ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
సోమవారం | 7 | జూలై | 2025 | పేజీలు: 6


## క్యాప్ స్కాలర్ షిప్ పోటీలకు ఎంపిక



**బెల్లంపల్లి, జూలై 06(ప్రజాజ్యోతి):** మహారాష్ట్రలోని పూణేలో గల భారత క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ క్రికెట్ అకాడమీలో క్యాప్ స్కాలర్ షిప్ కోసం బెల్లంపల్లికి చెందిన రెడ్డి రిత్విక్ ఎంపికైనాడు. స్థానిక అశోక్ నగర్ కు చెందిన రిత్విక్ పూణే లోని భారత క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ క్రికెట్ అకాడమీలో జరిగిన అండర్ 14 ట్రయల్స్ లో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి క్యాప్ స్కాలర్ షిప్ కోసం ఎంపికై నాడు. ఇందుకోసం రిత్విక్ మూడు క్రికెట్ మ్యాచ్ లను ఆడవలసి ఉంటుంది. ఈ మ్యాచ్ లలో రిత్విక్ ప్రతిభ కనబరిస్తే స్కాలర్ షిప్ పొందడానికి అర్హత సాధిస్తాడు. ఈ స్కాలర్ షిప్ దాదాపు రెండులక్షల రూపాయల వరకు ఉంటుంది. రిత్విక్ బెల్లంపల్లి లోని శ్రీ చైతన్య పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్నాడు.

# ఘనంగా తొలి ఏకాదశి

### భక్తులతో కిట కిట లాడిన ఆలయాలు
### ప్రత్యేక పూజలు చేసిన ప్రజా ప్రతినిధులు, నాయకులు





**ఆదిలాబాద్ బ్యూరో జులై 6, (ప్రజా జ్యోతి):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో తొలి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం తెల్లవారుజాము నుంచే ఈ వే డుకలు ఊపందుకున్నాయి. భజనలు, కీర్తనలతో ఆనందో త్సాహాల మధ్య ఈ తొలి ఏకా దశి వేడుకలను ఘనంగా జరు పుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాలన్నీ భక్తులతో కిట కిటలాడాయి. దైవదర్శనాల కో సం భక్తులు తెల్లవారుజాము నుంచే బారులు తీరారు. ఆల యాల్లో ప్రత్యేక భజనలు, కీర్త నలు చేశారు. భక్తులు పెద్ద ఎ త్తున పూజలు ఆచరించి మొ క్కులు తీర్చుకున్నారు. భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తారని ముందే ఊహించిన నిర్వాహకు లు ఆలయాలను ముస్తాబు చే శారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. ఆలయాలన్నింటినీ శుభ్ర పరి చారు. విద్యుత్ దీపాలతో , రం గులతో తీర్చిదిద్దారు. ఏడాది పొడవునా జరిగే పండుగ లకు తొలి రోజైనా తొలి ఏకాదశి ప ర్వదినం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేసి తన భక్తి భావాన్ని చాటుకున్నారు. ఏడా దంతా ఆనందోత్సహాల మధ్య గడపాలని, పాడీ పంటలు బా గా పండాలని అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరు కున్నారు. ఈ తొలి ఏకాదశి సందర్భంగా ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు సై తం తెల్లవారుజాము నుంచే

..మిగతా 2లో



6

## సైబర్ నేరాలకు ప్రజలు అప్రమత్తత ప్రధాన అస్త్రం

సైబర్ నేరానికి గురైన వెంటనే 1930 నంబర్‌కు సంప్రదించాలి : ఎస్పీ అఖిల్ మహాజన్

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

వన మహోత్సవంలో మొక్కలు నాటిన సింగరేణి సిఎండి ఎన్ బలరామ్



6




6

## సంఘాలకు అండగా ప్రభుత్వం

పది కుల సంఘాలకు అభివృద్ధి నిధులు : కంది శ్రీనివాస రెడ్డి

# ఘనంగా తొలి ఏకాదశి



(మొదటి పేజీ తరువాయి)...

ఆ లయాలకు పరుగులు తీశారు. కుటుంబ సభ్యుల తో ఆలయా లకు పరుగులు తీసి భక్తులతో కలిసి పూజలో పాల్గొన్నారు. ఆలయాలన్నీ దైవ నామస్మర ణతో మారుమ్రోగాయి. పిల్లలు పెద్దలు తేడా లేకుండా ఆడ, మగ బేధాలు లేకుండా తం డో పతండాలుగా ఆలయాలకు తరలివెళ్లి ప్రత్యేక పూజలు ఆచరించారు. ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలోని ఎంపీ ఎమ్మెల్యేలు కుటుంబ సభ్యులతో కలిసి ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ త దితర పార్టీలకు చెందిన నాయ కులు సైతం కుటుంబ సభ్యు ల తో కలిసి ఆలయాలకు బయలు దేరి ప్రత్యేక పూజలు చేశా రు. తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఉపవాస దీక్షలు పాటించారు. ఆలయాల్లో ప్ర త్యేక ప్రసాదం, అల్పాహారాలు ఏర్పాటు చేశారు. ఈ తొలి ఏకాదశి పూజలో ఎక్కువగా మహిళలు పాల్గొన్నారు.





## ఇచ్చొడ విఠలేశ్వర మందిరంలో ప్రత్యేక పూజలు చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

తొలి ఏకాదశి సందర్భంగా ఇ చ్చొడ మండల కేంద్రంలో గల శ్రీ విఠలేశ్వర మందిరంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించా రు. ఈ సందర్భంగా నియోజక వర్గ ప్రజలపై ఆ విఠలేశ్వరుని ఆశీస్సులు ఉండాలని కోరుకు న్నారు. వీరి వెంట ఆయా మం డలాల నాయకులు, కార్యకర్త లు, అభిమానులు ఉన్నారు.







## ఇసుక క్వారీ ఏర్పాటు చేయాలి

### నూకల శ్రీనివాస్, ట్రాక్టర్ యూనియన్ ప్రెసిడెంట్ చెన్నూరు



**చెన్నూరు, జూలై 06(ప్రజాజ్యోతి):** గోదావరి నదిలో ఇసుక క్వారీ ఏర్పాటు చేయాలంటూ ఆదివారం రోజున చెన్నూరు ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె నిర్వహిస్తున్నట్లు యూనియన్ ప్రెసిడెంట్ నూకల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ట్రాక్టర్లను పశువుల సంత ఆవరణలో ఉంచి ఆన్లైన్ ఇసుక రవాణాను సైతం పూర్తిగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం బతుకమ్మ వాగులో ఏర్పాటు చేసిన క్వారీలో ఇసుకలో మట్టి శాతం అధికంగా ఉన్నందున వినియోగదారులు తమను దూశిస్తున్నారని, పట్టణ సమీపంలోనే గోదావరి నది ఉన్నప్పటికీ, నాణ్యమైన ఇసుక ప్రజలకు అందడం లేదని వారన్నారు. గోదావరి నదిలో ఇసుక క్వారీ ఏర్పాటు విషయమై మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి వినతిపత్రం అందజేశామని, వెంటనే ఆయన స్పందించి గోదావరి నదిలో క్వారీ ఏర్పాటు చేయాలని అప్పటి వరకు ఈ సమ్మె నిర్వహించడం జరుగుతుంది అని పేర్కొన్నారు.

## ఖానాపూర్‌కు రెండు ప్రైమరీ స్కూళ్ల మంజూరు

**ఖానాపూర్ జూలై 6( ప్రజా జ్యోతి ):** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ కొమరం భీం చౌరస్తా తో పాటు మండలంలోని రంగపేటకు ప్రైమరీ స్కూల్ మంజూరు అయింది అలాగే నిర్మల్ కేంద్రంలోని మహాలక్ష్మి వాడ ఎల్లంపల్లి కాలనీ బైంసా మండలంలోని బాబుల్గావ్ గ్రామాలు ఉన్నాయని విద్యాశాఖ అధికారులు తెలిపారు.

## దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

### పని గంటల పెంపు నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెనక్కు తీసుకోవాలి



**రామకృష్ణాపూర్, జులై 06 (ప్రజాజ్యోతి):** జులై 9న జరుగు దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ నుండి మందమరి బస్టాండ్ వరకు బైక్ ర్యాలీని నిర్వహించారు.. బైక్ ర్యాలీని మందమర్రి బ్రాంచ్ అధ్యక్షులు ఎస్ వెంకటస్వామి, ఉపాధ్యక్షులు రామగిరి. రామస్వామి, వడ్లకొండ.ఐలయ్యల ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీని ఏఐసీడబ్ల్యూఫ్ జాతీయ కార్యదర్శి అల్లి.రాజేందర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్పొరేట్లకు అనుకూలంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్లను సవరించాలని, కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయాలని, ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటీకరణ చేయవద్దని, పని గంటల పెంపును వ్యతిరేకిస్తూ, కార్మికుల చివరి ఐదమైన సమ్మె హక్కును తీసివేస్తే ఊరుకునేది లేదని హెచ్చరిస్తూ, రైతులకు కనీసం మద్దతును ధరను ప్రకటించాలని డిమాండ్ చేస్తూ కార్మిక కర్షకులందరూ కలిసి చేస్తున్న సమ్మెను సింగరేణిలోనూ విజయవంతం చేయాలని అన్నారు. బొగ్గు గనులు లేకపోతే కోల్ బెల్ట్ ప్రాంతం నిర్వీర్యం అవుతుందని పట్టణ వర్తక వ్యాపారులు కూడా ఈ సమ్మెపై ఆలోచించుకొని బందుకు మద్దతు తెలుపాలన్నారు. మరోవైపు పని వ్యతిరేకిస్తుంటే బిజెపి ప్రభుత్వం బాటలోనే తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మేమేం తక్కువ కాదన్నట్లు పది గంటలకు వరకు పని చేయించుకోవచ్చంటు జీవో విడుదల చేయడం సరైన నిర్ణయం కాదని పని గంటల పెంపును కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కు తీసుకోకుంటే రానున్న ఎన్నికల్లో భంగపాటు తప్పదని అన్నారు.మరోవైపు కార్మిక సంఘాలన్నీ ఇచ్చిన సమ్మెను వ్యతిరేకిస్తున్న బిఎంఎస్ రెండు లేబర్ కోడులను స్వాగతిస్తున్నామని మరో రెండింటిని వ్యతిరేకిస్తున్నామని చెబుతూనే కేంద్ర ప్రభుత్వానికి వంతపాటే ప్రయత్నం చేస్తున్న విధానాన్ని కార్మికుల సైతం అర్థం చేసుకోవాలన్నారు. మహిళలను భూగర్భంలో మూడు షిఫ్టుల్లో పని చేయించే విధంగా ఉద్యోగ భద్రత లేని ఫిక్స్డ్ టర్మ్ ఎంప్లాయ్మెంట్ ఉద్యోగాలను సృష్టించబోతున్న మోడీ ప్రభుత్వంతోపాటు పని గంటల పెంపును తీసుకువస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేలా ఈ సమ్మె నిర్వహించాలని వారు కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జోరుక వెంకటేష్, నాగవల్లి శ్రీధర్, నామాని. సురేష్ పసునూటి.శ్రీకాంత్, లింగాల రమేష్, కవ్వ.చైతన్య రెడ్డి, సత్యనారాయణ, మహమ్మద్ తాజుద్దీన్, సయ్యద్ అమీర్, శ్రీనివాస్, నవీన్, సురేష్ లు పాల్గొన్నారు.

# ప్రజలను మోసం చేసినా, పత్రాలు ఫోర్జరీ చేసినా కటకటాలు తప్పవు




- ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు, తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు
- దంపతుల నుండి రూ 3.30 లక్షలు వసూలు చేసి నకిలీ పత్రాలతో మోసం చేసిన మహిళ అరెస్టు, రిమాండ్
- నకిలీ పత్రాలు సృష్టించిన మహిళ
- డబ్బు మీద అత్యాశతో మహి ళ తన ముఠాతో కలిసి అక్రమా లు
- ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టే షన్ లో ఇద్దరిపై కేసు నమోదు
- ఆదిలాబాద్ రూరల్ సీఐ కె.ఫణిధర్

**ఆదిలాబాద్ బ్యూరో జులై 6, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ రూరల్ సీఐ కె ఫణిదర్ తెలిపిన వివరాల ప్రకారం, ఆదిలాబాద్ పట్టణంలో ని బృందావన్ కాలనీకి చెందిన నిందితురాలు దాసరి జ్యోతి (57), రియల్ ఎస్టేట్ బ్రోకర్ గా వ్యవహరిస్తూ, గెడం దేవిదాస్, గెడం జ్యోత్స్న దంపతుల నుండి రూ. 3,30,000/- వసూలు చేసి నకిలీ పత్రాలతో మోసగిం చి నట్లు వెలుగులోకి వచ్చింది. మూడు సంవత్సరాల క్రితం, గె డం దేవిదాస్, గెడం జ్యోత్స్న దంపతులు దాసరి జ్యోతిని సంప్రదించి ఒక ప్లాటు కావాల ని కోరారు. దాసరి జ్యోతి వారి కి ఖానాపూర్ గ్రామ శివార్లలో సర్వే నంబర్ 68/100/2 లో 764 నంబర్ గల (30%శ%40) ప్లా టును చూపగా, వారు దానిని ఇష్టపడ్డారు. 20.11.2022న, ప్లాటు ధర రూ. 3,30,000/-గా నిర్ణయించి అమ్మకపు ఒప్పం దం చేసుకున్నారు. గెడం దేవి దాస్ రూ. 1,50,000/-ను దాసరి జ్యోతికి చెల్లించారు. మిగిలి న రూ. 1,80,000/- రిజిస్ట్రేషన్ రోజున చెల్లించడానికి అంగీ కరించారు. ఈ ఒప్పందం ఎలు గు ప్రేమెందర్ సమక్షంలో జరి గింది. తరువాత, దాసరి జ్యోతి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఉద్దే శ్యంతో ఒక పథకం వేసింది. ఆ మె తన భాగస్వామి మరొక నిందితుడు మహమ్మద్ కలీమ్ ఏ షేక్ కలీమ్ పాషాతో కలిసి రోడ్డ నర్సింహులు, రోడ్డ రవి, రోడ్డ నాగ లింగు, రోడ్డ రమేష్ పేర్లతో జనరల్ పవర్ ఆఫ్ అ టార్నీనని పేర్కొంటూ నకిలీ రిజిస్ట్రేషన్ పత్రాలను సృష్టిం చి, మహమ్మద్ కలీమ్ ఏ షేక్ కలీమ్ పాషా పేరు మీద రిజిస్ట ర్ అయినట్లు చూపింది. 12.04.2023న, ఒప్పందం ప్రకారం, దాసరి జ్యోతి గెడం దేవిదాస్ నుండి మిగిలిన రూ. 1,80,000/-ను తీసుకుని,సర్వే నంబర్ 68/100/2లోని 708 నంబర్ గల వేరొక ప్లాటును గెడం జ్యోత్స్న పేరు మీద రిజి స్టర్ చేసింది, ఇది అసలు ఒ ప్పందంలో లేని ప్లాటు. నిజాని కి ఈ ప్లాటు అసలు లేనేలేదు, ఆమె భాగస్వామితో కలిసి సృ ష్టించిన నకిలీ పత్రాలు. ఆ త ర్వాత దాసరి జ్యోతి రూ. 1,00,000/-ను మహమ్మద్ కలీమ్ కు తన వాటాగా ఇచ్చిం ది. రిజిస్ట్రేషన్ అయిన తర్వా త, దంపతులు ఆ నంబర్ తో ప్లాటు లేదని, దాసరి జ్యోతి నకిలీ పత్రాలు సృష్టించి మో సం చేసిందని తెలుసుకున్నా రు. వారు ఆమెను సంప్రదించ గా, ఆమె మరో సర్వే నంబర్ 68/8లో మరో ప్లా టును తమ పేరు మీద రిజిస్టర్ చేయడానికి సమయం ఇవ్వమని కోరింది. 29.01.2025న, ఆమె ఫిర్యా దిని రిజిస్ట్రేషన్ కార్యా లయానికి తీసుకెళ్లింది, కానీ రిజిస్టర్ చేయలేదు. ఆమె గతంలో నకిలీ పత్రాలతో మోసం చేసినం దున, వారు డబ్బు తిరిగి ఇవ్వమని అడగగా, ఆమె పారిపో యి డబ్బు చెల్లించకుండా మోసగించింది. నిందితులు దాసరి జ్యోతి, మహమ్మద్ కలీమ్ ఏ షేక్ కలీమ్ పాషా ఒక ప్లాటుకు నకిలీ రిజిస్ట్రేషన్ పత్రాలను సృష్టించి, గెడం జ్యోత్స్న నుం డి రూ. 3,30,000/- తీసుకుని మోసం చేశారు. ఈ సందర్భం గా వీరిపై ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమో దు చేసి నిందితురాలని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా బాధితులు ఎవరైనా ఉంటే నిర్భయంగా జిల్లా పోలీ సు యంత్రాంగాన్ని సంప్రదించా లని పోలీస్ యంత్రాంగం మోసం చేసిన వారిని ఫోర్జరీ చేసిన వారిని చీటింగ్ చేసిన వారిని విడిచిపెట్టదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ రూరల్ ఎస్సై వి విష్ణువర్ధన్ సి బ్బంది పాల్గొన్నా రు.

## ఆదిలాబాద్ జిల్లాలో గత వారం రోజులుగా నమోదైన పలు కేసుల వివరాలు

ఉట్నూర్ లో తన సోదరుడి ఫోటోతో ఉన్న వాట్సాప్ ద్వా రా బాధితునికి డబ్బులు అడ గక 50 వేల రూపాయలను బాధితుడు సైబర్ క్రైమ్ నింది తునికి పంపడం జరిగింది. బోథ్ మండలం లో ఆన్లైన్ లో ఇంస్టాగ్రామ్ లో వ్యాపారం ని మిత్తం చేసి ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చని మోసం చే సి బాధితుని వద్ద నుండి 35 వేల రూపాయలను తీసుకో వ డం జరిగిందని, తదుపరి ఎలాంటి సంబంధం లేకుండా వ్య వహరించడం జరుగుతుందని తెలిపారు. ఆదిలాబాద్ లోని జైనథ్ మండలం లో రిలయన్స్ లోను వచ్చిందని,తక్కువ రేట్ లో అప్రూవల్ జరిగిందని బాధి తుతనికి నమ్మబలికి బాధితు ల వద్దనుండి దాదాపు 30 వేల రూపాయలను తిరస్కరించ డం జరిగింది. అదిలాబాద్ జిల్లాలోని ఉట్నూరు లో ఒక బాధితునికి సింగపూర్ లో ఉద్యోగం వచ్చిందని నమ్మబ లికి తన యొక్క వీడియోలను యూట్యూబ్ లో చూపించి 30 వేల రూపాయలను క్రెడిట్ కా ర్డు ద్వారా తీసుకోవడం జరిగిందని బాధితుడు వాపోయాడు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం.. అన్నిదాలకంటే-అన్నదానం గొప్పది




**బెల్లంపల్లి, జూలై 06(ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి పట్టణం ఆదివారం రోజున కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ ప్రాంతంలో అమ్మ ఒడి ఎన్ జి ఒ అన్నదాత ప్రాజేక్ట్ మరియు టెక్నో డాన్స్ అకాడమీ ఆద్వర్యంలో అన్నదాన అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరో...ఆకలి తీరుస్తూ బెల్లంపల్లి పట్టణంలో 335వ వారాలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు చిఎంగండు అభినవ్ పటేల్ (బిట్టు) పుట్టినరోజు సందర్బంగా వారి తల్లిదండ్రులు గండు స్పందన -సంపత్ దంపతుల సహకారంతో అన్నదాన కార్యక్రమము యాచకులకు, నిరుపేదలకు, దినసరి అడ్డ కూలీలకు,బాటసారులకు సుమారు 200 మందికి అన్నదానం చేయడం జరిగింది. అమ్మ ఒడి అన్నదాత ప్రాజేక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 335వ వారల సందర్భంగా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా సాగింది ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో దాతల కుటుంబ సభ్యులు అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ,అమూల్య,గన్నేవరం తిరుమల చారి, లేంకల శ్రావణ్ కుమార్, సిద్దమల్ల రఘు,జంజర్ల దినేష్ కుమార్, మేడిపల్లి రమేష్, ఎండీ యుసుఫ్, చెందుపట్ల లింగమూర్తి, బుకాల రంజిత్ కుమార్, రొడ్డ హరీష్ పాల్గొన్నారు.

# జగజీవన్ రామ్‌కి భారతరత్న రావడానికి కృషి చేస్తా

## ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ బ్యూరో జులై 6, (ప్రజాజ్యోతి):** బాబు జగ్జీవన్ రావ్ కు భారత ప్రభుత్వం భారతరత్న ఇవ్వడా నికి తన వంతు కృషి చేస్తానని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ స్పష్టం చేశారు. ఆదివా రం ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని బాబు జగ్జీవన్ రామ్ చౌ రస్తాలో బాబు జగ్జీవన్ రామ్ 39 వ వర్ధంతి సందర్భంగా వా రి విగ్రహానికి పూలమాలలు వే సి ఘనమైన నివాళులు అర్పిం చారు. ఈ సందర్భం గా అది లాబాద్ నియోజకవర్గ శాసన సభ సభ్యులు పాయల్ శంకర్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాల నుంచి ఎదిగి ఈ దేశ స్వా తంత్ర ఉద్యమంలో పాల్గొని దే శ రాజ్యాంగ రచనలో తన పా త్రను పోషించి, ఈ దేశానికి అందరికంటే ఎక్కువ కాలంసు దీర్ఘంగా పార్లమెంటు నేత గా సే వలందించిన ఘణత మహనీ యులు బాబు జగ్జీవన్ రామ్ కే దక్కిందని, ఈ దేశం సంక్షోభం లో ఉన్నప్పుడు పరిపాలన వ్య వస్థలను గాడిలో పెట్టే విధంగా సంస్కరణలు తీసుకొచ్చారని అన్నారు. ఆహార కొరత ఉన్నప్పుడు అధిగమించే విధంగా వ్యవసాయ శాఖ మంత్రిగా తీ వ్రంగా కృషి చేశారని అన్నారు. రైల్వే శాఖ, తపాల శాఖలకు ప్రాతినిధ్యం వహించి వన్నెతె చ్చారని, రక్షణ శాఖ మంత్రిగా యుద్ధరంగంలో భారతదేశాన్ని గెలిపించడం కోసం కృషి చేశా రని అన్నారు. ఇలా చెప్పు కుం టూ పోతే వారి సేవలు 50 సం వత్సరాల పాటు ఈ దేశానికి అందించారని, కావున వారి జ యంతీలు, వర్ధంతీలు చేయడ మే కాకుండా వారికి మన మం తా ఇచ్చే నిజమైన నివాళులే నని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ కు భారతరత్న అవార్డు రావడం కోసం కేంద్ర ప్రభుత్వం పెద్దల దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. దళిత సమాజం ఐ కృతతో వారి ఆశయాలు వారు కలలుగన్న సమ సమాజం



కో సం పాటుపడాలని పిలుపు ని చ్చారు. ఈ కార్యక్రమంలో దళి త సంక్షేమ శాఖ అధికారులు, మనోహర్, సునీత, ఎమ్మార్పీ ఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ, జగ్జీవన్ రామ్ కమిటీ అధ్యక్షులు, మల్యాల స్వామి, బీజేపీ నాయకులు లా లా మున్నా, ఆకుల ప్రవీణ్, జో గు రవి, అశోక్, ప్రవీణ్, ఇండ్ల ఎల్లన్న, అడ్వకేట్ వినయ్ సాగ ర్, గుర్రాల ఆశన్న, గణేష్, రాజ న్న, మనోజ్, రామదాస్, సూ ర్య కాంత్, మడిపల్లి మనోజ్, పెద్దింటి సూర్య ప్రసాద్, కడదా రపు ప్రవీణ్, పెంటన్న, రమేష్, ఇజ్జగిరి అశోక్, నాగన్న, మాది గ ఉద్యోగుల సంఘం నాయకు లు, కొల్లూరి శంకర్, కడదార కి ష్టన్న, సంతోష్, ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొ న్నారు.

# మంత్రులను కలిసిన కంది శ్రీనివాస రెడ్డి





**ఆదిలాబాద్ బ్యూరో జులై 6, (ప్రజా జ్యోతి):** హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రిపొంగులేటీ శ్రీనివాస్ రెడ్డిని, పశు సంవర్ధక, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్ ని అది లా బాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆదిలాబాద్ ని యోజకవర్గంలోని పలు సమస్యలపై రాజకీయ అంశాలపై చర్చించారు. ఆయన వెంట మాజీ ఎంపీ సోయం బాపూరా వు ఉన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి

**ఇచ్చోడ రూరల్ జులై 6, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్ల ఇచ్చోడ మం డల కేంద్రంలోని స్థానిక సిరికొండ బస్టాండ్ సమీపంలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి ని ఘ ణంగా జరుపుకున్నారు. ఇ చ్చోడ మండల గౌరవ అధ్య క్షులు మచ్చ వెంకటేష్ ఆధ్వ ర్యంలో ఆదివారం బాబు జగ్జీ వన్ రామ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకొని బాబు జగ్జీవన్ రామ్ యొక్క చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రావ్ కమిటీ సభ్యులు నగేష్, సాయి రాం, అజయ్, నందు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## మొహారం పండుగ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్ జాధవ్



**ఆదిలాబాద్ బ్యూరో జులై 6, (ప్రజా జ్యోతి):** మొహారం పండుగ సందర్భంగా గుడిహత్నూర్ మండల కేం ద్రంలో ఆదివారం నిర్వహించిన వేడుకల్లో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులతో, ప్రజలతో కలిసి పీర్లను దర్శించుకున్నా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి గ్రామస్తులు సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడ ుతూ ఏకా దశి, మొహారం ఒకే రోజు కలిసి వచ్చాయని అందరూ కలిసి కట్టుగా పండుగలు జరుపు కో వాలని అన్నారు. స్థానికులు కోరిన కోరిక మేరకు సవారీ షె డ్డు నిర్మిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కా ర్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**బెల్లంపల్లి, జూలై 06(ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా బీ బెల్లంపల్లి నియో జకవర్గంలో తాండూర్ మండలం బోయపల్లి బోర్డు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అయిలి మల్లేష్ (36) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మల్లేష్ అనే యువకుడు రాత్రి పంజాబీ డాబా నుండి బిర్యానీ తీసుకొని మోటార్ సైకిల్ పై బోర్డు వైపుగా వస్తుండగా ఎదురుగా వస్తున్న లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. మృతుడు స్వస్థలం ఓదేలు కాగా ఉపాధి కోసం కాసిపేట గ్రామంలో ఉంటున్నాడు. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పేదల సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**లక్ష్మణ చాంద, జూలై 6(ప్రజా జ్యోతి) :** నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయడమే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్ మాజీ సర్పంచు బిట్లింగు నారాయణ అన్నారు. ఆదివారం రోజున ఇందిరమ్మ గృహాలకు భూమి పూజ నిర్వహించారు. అనం తరం లబ్ధిదారులైన మారుపాక భూదేవి, తుమ్మ లక్ష్మి, భూషణ బోయిన మమతలకు ప్రొసిడింగ్ కాపీని అందజేశారు. మాజీ జడ్పీటీసీ సభ్యులు ఓస రాజేశ్వర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ సమ్మెట రవి, సిరిపురం నాగేష్, అట్ల శ్రీనివాస్ రెడ్డి, బిట్లింగు రజనీకాంత్, బొజ్జరమణ, శ్రీనివాస్, సాయన్న, నర్సయ్య, ఊషన్న పాల్గొన్నారు.

## శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి



**కడెం, జులై 6 (ప్రజా జ్యోతి):** శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతిని ఆది వారం ఘనంగా నిర్వహిం చారు. చిత్ర పటానికి పూల మాలలు వేసి నివా ళులర్పించారు. ఈ సంద ర్భంగా కడెం మండల బీజేపీ అధ్యక్షులు కాశవేణి శ్రీని వాస్ యాదవ్ ఆధ్వర్యంలో కొం డుకూర్ గ్రామంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మోహన్ నాయ క్, జక్కుల సత్తన్న, శ్రీరామ్, రా పర్తి శ్రీను, కల్లెం రమణ రెడ్డి, నరేంద్రుల ప్రసాద్, ముక్కెర గం గాధర్, గట్ల నల్లగొండ, రోహిత్ పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాలు ప్రతిచోట ఘనంగా నిర్వహించండి

### పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించండి
### 30 ఏళ్ల పోరాటానికి అండగా ఉన్న సమాజ పెద్దలను సన్మా నించండి
### ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ



**ఆదిలాబాద్ బ్యూరో జులై 6, (ప్రజాజ్యోతి):** పద్మశ్రీ ఎమ్మార్పీఎస్ వ్యవస్థా పక అధ్యక్షులు,మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను, ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినో త్సవం ను నేడు సోమవారం జిల్లాలో ప్రతి చోట ఘనంగా జరుపుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ మాదిగ పిలుపునిచ్చారు. ఆది వారం జిల్లా కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మా ట్లాడుతూ నేడు ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వే డుకలను, పద్మశ్రీ అవార్డు గ్రహీ త మందకృష్ణ మాదిగ పుట్టిన రోజు సందర్భంగా జిల్లా వ్యా ప్తంగా గ్రామ గ్రామాన, మండ ల, జిల్లా, బస్తీ, కేంద్రాలలో ఎ మ్మార్పీఎస్ 31 ఆవిర్భావ ది నోత్సవం వేడుకలను ప్రతి మా దిగ వాడల్లో పండగ వాతావర ణం తలపించే విధంగా ఘనం గా నిర్వహించాలని కోరారు. 30 ఏళ్ల పోరాటానికి సమాజ మద్దతుతో ఎస్సీ వర్గీకరణ సా ధించామని, అలాగే ఎమ్మార్పీ ఎస్ వ్యవస్థాపకులు మంద కృ ష్ణ మాదిగ నేతృత్వంలో 30 ఏ ళ్లలో సమాజం పట్లమనవంతు బాధ్యతతో మానవీయ దృక్ప థంతో, సామాజిక బాధ్యతతో అనేక పోరాటాలు చేసి అన్ని వ ర్గాలకు ఆ ఫలాలు అందిం చ డం జరిగిందని, ముఖ్యంగా ఆరోగ్యశ్రీ, వృద్ధాప్య వికలాం గులు, వితంతువుల ఆసరా పె న్షన్లు, ఆరు కిలోల బియ్యం మ హిళల రక్షణకు ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ లు, అన్ని వర్గాలకు ఎక్కడ అ న్యాయం జరిగినా మన వంతు బాధ్యత నిర్వహించిన చరిత్ర దండోరా ఉద్యమానికి ఉన్నది కావున నేడు మన ఉద్యమాని కి అండగా నిల బడ్డ సమాజం లోని, అన్ని కులాలకు, అన్ని వ ర్గాల ప్రతినిధులకు సన్మానం ఘనంగా చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎ మ్మార్పీఎస్ టౌన్ ఇన్చార్జి మ డిపల్లి మనోజ్ మాదిగ, సీని యర్ నాయకులు తందూరి వి నయ్ సాగర్, గుర్రాల ఆశన్న, ఇండ్ల ఎల్లన్న, ఆరెపల్లి గణేష్ ఉపాధ్యక్షులు గైక్వాడ్ సూర్య కాంత్, కొల్లూరి శంకర్, పెద్దింటి సూర్యప్రసాద్, కడదారపు పో చన్న, రోడ్డ గంగన్న, బొల్లారపూ విట్టల్, రోడ్డ రమేష్, కొమ్ము కిర ణ్, పుల్లూరి ప్రణయ్, తదితరు లు పాల్గొన్నారు.

## దేశ సమగ్రతను కాపాడేందుకు శ్యాంప్రసాద్ ముఖర్జీ చేసిన కృషి చిరస్మరణీయం


### ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్



**ఆదిలాబాద్ బ్యూరో జులై 6, (ప్రజా జ్యోతి):** దేశ సమగ్రతను కాపాడేందుకు శ్యామ ప్రసాద్ ముఖర్జీ చేసిన కృషి చిరస్మరణీయమని ఆది లాబాద్ ఎమ్మెల్యే పాయల్ శం కర్ అన్నారు.ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో శ్యామప్రసాద్ ముఖర్జీ జయంతి కార్యక్రమాన్ని ఘనం గా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివా ళులర్పించారు. ఆయన ఆశ యాలకు అనుగుణంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాలన సాగిస్తున్నారని, ఆ మహ నీ యుడు చూపిన బాటలో కార్య కర్తలు ముందుకు సాగాలని పి లుపు నిచ్చారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ జిల్లాఅధ్యక్షులు ప తంగే బ్రహ్మానంద్, లాలా మున్నా, జోగు రవి, ఆకుల ప్ర వీణ్, భీంసేన్ రెడ్డి, గొర్ల రాము, ఆశిష్ పాల్గొన్నా రు.

## మేదరి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఖానాపూర్ వాసి మధిరె సత్యనారాయణ

**ఖానాపూర్ జూలై 6 (ప్రజా జ్యోతి ):** గత అనేక సంవత్సరాలుగా మేదరి మహేంద్ర సంఘానికి కార్యకర్త స్థాయి నుంచి జిల్లా అధ్యక్షులుగా పనిచేసి సత్తా చాటిన నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణానికి చెందిన మధిరే సత్యనారాయణ కు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా పదవి పొందారు ఆదివారం వరంగల్ లోని శ్రీ కన్వెన్షన్ హాల్ లొ జరిగిన రాష్ట్రస్థాయి సమావేశంలో 33 జిల్లాలకు చెందిన అధ్యక్షులతో పాటు పలువురు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు ఈ సందర్భంగా సత్యనారాయణ సేవలు గుర్తించి రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులుగా ఎంపిక కావడం పట్ల నిర్మల్ జిల్లాతో పాటు ఖానాపూర్ ప్రాంత మధిర మహేంద్ర సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారుఈ సందర్భంగా నియాక నియామక పత్రం ఇచ్చి ప్రమాణ స్వీకారం చేయించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు జెర్రీ గల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ గౌరవ అధ్యక్షులు ప్యా రాసాని బాలరాజు నిర్మల్ జిల్లా అధ్యక్షులు సిలువేరు లక్ష్మీ నరసయ్య ప్రధాన కార్యదర్శి ఊరే దశరథ్ తో పాటు ఏనుగందుల రాజు మధురే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మధుర సత్యనారాయణ మాట్లాడుతూ పదవి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర సంఘ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ బాధ్యతాయుతంగా పనిచేసి సంఘ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.





# పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### ఆదిలాబాద్ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస్ రెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**ఆదిలాబాద్ బ్యూరో జులై 6, (ప్రజాజ్యోతి):** పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభు త్వం పని చేస్తుందని, పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యే యం అని ఆదిలాబాద్ కాంగ్రె స్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. పేదల వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధినుండి వ చ్చిన ఆర్థిక సహాయం చెక్కుల ను ఆయన లబ్దిదారులకు అం దించారు. మొత్తం రూ 3లక్షల 26వేల విలువ గల 8 చెక్కుల ను ఆయన తన క్యాంపు కా ర్యాలయం ప్రజాసేవాభవన్ లో లబ్దిదారులకు అందించారు. బొక్కలగూడ కు చెందిన అర్షి యా అంజుమ్ 60వేలు,బుద్దె వందన, లాండసాంగ్వి 28 వే లు, సౌజన్య, యాపల గూడ 26,500, సురేఖ, కౌట రూ 60 వేలు ,జ్యోతి వాఘాపూర్ 24 వేలు, నఫీస్ ఫాతిమా మసూ ద్ నగర్ రూ60 వేలు, సునైద్ తాటిగూడ 42వేల 500 లు , వాఘాపూర్ కు చెందిన యాద మ్మ 25వేలు విలువ గల చెక్కు లను అందించారు. కాంగ్రెస్ ప్ర భుత్వం పేదల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని వారికి అన్ని విధాల అండగా ఉంటుందని తెలిపారు. సీఎంఆర్ ఎఫ్ నిధు ల సహాయం కోసం తన క్యాం పు కార్యాలయం లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశామని, ఆసుపత్రుల్లో డబ్బుల పెట్టి వైద్యం చేయించు కున్నవారికి ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సాయంకోసం దరఖాస్తు పెట్టుకోవచ్చన్నారు. తాను ప్రత్యేక శ్రద్ధ తీసుకుని చె క్కులు విడుదలయ్యేలా కృషి చేస్తానన్నారు. అటు చెక్కులు తీసకున్న వారు ప్రభుత్వానికి కంది శ్రీనివాస రెడ్డికి ధన్యవా దాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజ కవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కా ర్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# సమస్యలను త్వరలో పరిష్కరిస్తాం



**ఖానాపూర్ జూలై 6( ప్రజాజ్యోతి ):** గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని,గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు ఆదివారం ఖానాపూర్ మండలంలోని బాధన్ కుర్తి గ్రామంలో మార్నింగ్ వాక్ నిర్వహించారు. ప్రజల్లో మమేకమై సమస్యలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందన్నారు. గ్రామాలలో రోడ్డు, డ్రైనేజీల, నీటి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు. ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే తన లక్ష్యమని అన్నారు.

# పల్లె ప్రకృతి వనంలో చెట్లు నరికిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలి



**లక్ష్మణ చాంద, జులై 6 (ప్రజా జ్యోతి):** పల్లె పకృతి వనంలో చెట్లు నరికిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని బీ ఆర్ ఎస్ పార్టీ మండల కన్వీనర్ కొరిపెల్లి కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం రోజున బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరిసర ప్రాంతాన్ని సందర్శించారు. అధికార పార్టీకి చెందిన వారే ధ్వంసం చేశారని ఆయన ఆరోపించారు. అధికార పార్టీలో ఉన్న ఏ స్థాయి వారైనా వారిపై క్రిమినల్ కేసులు పెట్టాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. అధికార పార్టీలో ఉండి అభివృద్ధి చేయవలసింది పోయి ఉన్న అభివృద్ధిని నాశనం చేయడం కాదన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోకుంటే మండల వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాధ, ఎస్సై శ్రీనివాస్, ఎమ్మార్వో సరిత తో మాట్లాడానని వెంటనే విచారణ జరిపి బాధ్యులపై క్రిమినల్ కేసులు పెట్టాలని పేర్కొన్నారు. ఆయన వెంట నాయకులు రాచాపూర్ తాజా మాజీ ఎంపీటీసీ సభ్యులు మహేష్ పీచర తాజా మాజీ సర్పంచ్ బుర్రి భూమేష్ బోరిగాం ఇంద్రకరణ్ రెడ్డి , చిన్నయ్య , కంజర్ వాహిద్ తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పార్టీకి పట్టుకొమ్మలు యువతె

## కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ఎమ్మెల్యే బొజ్జో పటేల్



**ఖానాపూర్ జులై 6 (ప్రజా జ్యోతి ) :**పార్టీకి పట్టుకొమ్మలు యువతెనని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జపటేల్ అన్నారు నియోజకవర్గస్థాయి యువజన కాంగ్రెస్ పార్టీ సమావేశం ఆదివారం ఖానాపూర్ క్యాంప్ కార్యాలయంలో జరిగింది ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఖానాపూర్ కడం పెంబి దస్తురాబాద్ జన్నారం ఉట్నూర్ ఇంద్రవెల్లి సిరికొండ మండలాలకు చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు జిల్లా అధ్యక్షులు సమరసింహారెడ్డి నియోజకవర్గ అధ్యక్షులు అత్రం రాహుల్ అంజాద్ ఖాన్ మోర్తాటి వంశీ శ్రీనివాస్ ఎన్ఎస్యుఐ జిల్లా నాయకులు పోలంపల్లి సచిన్ హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. గత అనేక సంవత్సరాలుగా పార్టీకి కట్టుబడి యువత పని చేస్తుందని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు సైతం చోటు ఇవ్వాలని ఎమ్మెల్యేను కోరారు. ప్రజల్లో మెలిగిన యువతను కచ్చితంగా పరిగణలోకి తీసుకుంటామని గెలిచే వ్యక్తులను నిలిపి విజయం సాధిస్తామని దీనికి యువత కట్టుబడి ఎప్పుడు ప్రజల్లో మెలగాలని ఎమ్మెల్యే బొజ్జపటేల్ ఆదేశించారు. ప్రతిపక్షాలను ఎదుర్కొనేందుకు ధైర్యంగా ముందుండి గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలు నిలదీసి ప్రజల ముందు ఉంచాలన్నారు.

# స్థానిక ఎన్నికల్లో గెలుపే దిశగా కార్యకర్తలు సంఘటితం అవ్వాలి



**ఖానాపూర్ జూలై 6 (ప్రజా జ్యోతి ):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే దిశ కార్యకర్తలు అంతా పనిచేయాలని ఖానాపూర్ పెంబి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ వెల్లడించారు ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి ప్రతిపక్షాల్ని దీటుగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల ఇంటింటికి చేర్చాలని అన్నారు ప్రభుత్వం ఏర్పడ్డ అనతి కాలంలోనే అనేక సంక్షేమ పథకాలను అందించామని అన్నారు గత పది ఏళ్లలో జరగని అభివృద్ధి నియోజకవర్గంలో కోట్లాది రూపాయల నిధులు వివిధ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి చలవతో తెచ్చుకోవడం జరిగిందన్నారు గెలుపు గుర్రాలకే టికెట్లు కేటాయించబడతాయని ఇందులో ఎలాంటి సందేహాలు లేవని పైరవీలకు సీనియర్ జూనియర్ అన్న తారతమ్యం లేకుండా పారదర్శకంగా కేటాయించి గెలుపు కోసం కృషి చేస్తామని బొజ్జపటేల్ హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్లు పడగల భూషణ్ మాజీద్ ఖానాపూర్ పెంబి మండలంలో చెందిన ముఖ్య కార్యకర్తలతో పాటు ఖానాపూర్ మండల కాంగ్రెస్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దొనికని దయానంద్ నిమ్మల రమేష్ ఖానాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్లు రాజురా సత్యం అంకం రాజేందర్ పెంబి మండల అధ్యక్ష కార్యదర్శులు స్వప్నల్ రెడ్డి కార్యదర్శి నరేష్ లతోపాటు గ్రామ అధ్యక్షులు పలువురు పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధికి 1కోటి 26 లక్షలు మంజూరు

**ఖానాపూర్ జూలై 6 (ప్రజాజ్యోతి):** ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జపటేల్ ఖానాపూర్‌లో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఈ ప్రాంతానికి మంజూరైన1 కోటి 26 లక్షల దేవల దేవాలయాల అభివృద్ధి కోసం నిధులు మంజూరు అయ్యా అన్నారు పెంబి మండలంలోని కొసగుట్ట హనుమాన్ మందిర్ కు 12 లక్షలు రాజరాజేశ్వర ఆలయం ఇటిక్యాలకు 25 లక్షలు కొత్త నల్లమడుగు హనుమాన్ మందిర్ కు 12 లక్షలు సత్తుపల్లి బాలాజీ మందిరంకు 15 లక్షలు కడం మండలంలోని లచ్చన్న ఎల్లాపూర్ హనుమాన్ మందిరానికి 12 లక్షలు ఖానాపూర్ మండలంలోని బీరప్ప దేవాలయానికి 50



లక్షలు మంజూరు చేసినట్టు తెలిపారు ఈ ప్రాంతంలో అనారోగ్య బారిన పడిన పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు అలాగే మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మాజీ ఉప ప్రధాని సేవలను ఎమ్మెల్యే బోజోపటేల్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దొరికిన దయానంద్ పట్టణ పార్టీ అధ్యక్షులు నిర్మల రమేష్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు మాజీద్ కాంగ్రెస్ నాయకులు ఆకుల వెంకగౌడ్ కడారుల గంగా నరసయ్య మైనార్టీ నాయకులు యూసుఫ్ ఖాన్ జహీర్ ఖాన్ షౌకత్ పాషా మాజీ మున్సిపల్ చైర్మన్లు అంకం రాజేందర్ రాజుర సత్యం మాజీ వైస్ చైర్మన్ కావాలి సంతోష్ బాల సంకుల రాజేందర్ జన్నారం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# హుస్సేన్ దేవస్థానాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**ఆదిలాబాద్ బ్యూరో జులై 6, (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచినరు య్యాడి హస్సేన్, హుస్సేన్ దేవస్థానాన్ని మొహారం పండుగ సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ దర్శించు కున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ ఆరోగ్యం హస్సేన్ హుస్సేన్‌ల ఆశీర్వదాలతో బాగుండాలని కోరుకున్నారు. కేసీఆర్ మళ్ళీ ముఖ్య మంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తారని ప్రజలకు నమ్మకం ఉందని అన్నారు.



# శ్రీ పాండురంగ దిండి నగర ప్రదక్షణలో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**ఆదిలాబాద్ బ్యూరో జులై 6, (ప్రజా జ్యోతి):** తొలి ఏకాదశి (ఆషాడ ఏకాదశి) పార్వదినాన్ని పురస్కరిం చుకొని గుడిహత్నూర్ మండల పిఏసిఎస్ చైర్మన్ సంజీవ్ ముండే కుటుంభం ప్రతి ఏటా ఎంతో భక్తి శ్రద్ధాలతో నిర్వహించే శ్రీ పాండు రంగ దీండి నగర ప్రదక్షణ శోభ యాత్రలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా నిర్వా హకుల కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. బోథ్ శాసనసభ్యులు అనిల్ జాదవ్ ఈ సందర్భంగా అత్యంత ప్రశ స్థమైన తొలి ఏకాదశి పండుగ ను గుడి హత్నూర్ మండల ప్ర జలు నూతన ఉత్సాహంతో జ రుపుకోవాలని ఆకాంక్షిస్తూతొలి ఏకాదశి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.



# గ్రామం మొత్తం బీఆర్ఎస్ పార్టీలో చేరిక

- గ్రామమంతా ఏకమై - డప్పులతో డ్యాన్సులతో స్వాగతం పలికి గులాబీ పార్టీలో చేరికలు
- రానున్నది కేసీఆర్ ప్రభుత్వమే
- ప్రచార పర్వమే కాదు ప్రతిపక్షాల గుండెల్లో గుబులు పుట్టిస్తాం
- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**ఆదిలాబాద్ బ్యూరో జులై 6, (ప్రజా జ్యోతి):** తాంసి మండలంలోని అట్నం గూడ గ్రామస్తులు గ్రామమంతా ఏకమై యువ నాయకులు జా మిడి అశోక్ నేతృత్వంలో ఆదివారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా అనిల్ జాధవ్ గులాబీ కండువాలు కప్పి వారి ని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగాగ్రామస్తులు గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకి భారీ వర్షాన్ని సైతం లెక్క చేయకుండా అభిమానంతో డప్పులు వాయిస్తూ డ్యాన్సులు చేస్తూ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఎల్లప్పుడూ ప్రజల్లో తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతీ సమస్యను అ డిగి తెలుసుకుంటున్న ఎమ్మె ల్యే అనిల్ జాధవ్ ని చూసి గ్రా మమంతా వారి వెంట బీఆర్ ఎస్ పార్టీలో చేరుతున్నామని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ తనను నమ్మి మొత్తం గ్రామమే పార్టీలో చేరి నందుకు కృతజ్ఞ తలు తెలిపారు. ఈ సందర్భంగా షెడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. రానున్నది మన కేసీఆర్ ప్రభుత్వమే అని, మం చి రోజులు మళ్లీ వస్తాయని అ న్నారు. అర్హులందరికీ కచ్చితం గా పోడు పట్టాలు అందిస్తామని అన్నారు. ప్రతి పక్షంలోఉన్న కూడా మనం అభివృద్ధి కొరకు పాట్లు పడుతున్నామని అన్నా రు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పా ల్గొన్నారు.

# సైబర్ నేరాలకు ప్రజలు అప్రమత్తత ప్రధాన అస్త్రం


- సైబర్ నేరానికి గురైన వెంటనే 1930 నంబర్‌కు సంప్రదించా లి
- సైబర్ బారిన పడిన గంటలోపు సంప్రదిస్తే డబ్బులు తిరిగి వచ్చే అవకాశం
- జిల్లా సైబర్ బృందం చే ప్రతి రోజు ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు
- భవిష్యత్తు సైబర్ నేరాలతో మాత్రమే ఉంటుందని, ప్రజలు జాగ్రత్తలు వహించాలని సూచన
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్ బ్యూరో జులై 6, (ప్రజాజ్యోతి):** రానున్న భవిష్యత్తు ప్రపంచం లో సైబర్ నేరాలకు గురైన ప్రజలు ఎక్కు వగా ఉండే అవకాశం ఉన్నందున ప్రతిరోజు ప్రజలు సైబర్ నేరాలపై అవగా హన ఖచ్చితంగ కలిగి ఉండాలని జి ల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. ఆది వారం స్థానిక పోలీసు ముఖ్య కార్యా లయం నుండి ఒక పత్రిక ప్రకట న విడుదల చేస్తూ, సైబర్ నేరా లకు ప్రజలు గురైన వెంటనే 1930 నెంబర్ కి సంప్రదించి ఫిర్యాదు చేయాలని సూచిం చారు. ముఖ్యంగా సైబర్ నేరా లకు బారిన పడిన గంటలోపు ఫిర్యాదు చేసిన ఎడల ఆర్థిక నష్టం జరిగిన వాటిని తిరిగి ర ప్పించే అవకాశం ఎక్కువగా ఉ న్నందున గోల్డెన్ హవర్‌లో ఫిర్యాదు చేయడం చాలా ము ఖ్యమైనదని తెలిపారు. సమా జంలో ప్రజ లకు జిల్లా పోలీసు యంత్రాంగం తరపున మరింత అవగాహన కార్యక్రమాలు ని ర్వహిస్తూ ప్రస్తుత సమాజంలో జరిగే ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, లోన్ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్, సోషల్ మీ డియా ఫ్రాడ్, జాబ్ ఫ్రాడ్, డిజి టల్ అరెస్ట్, లాటరీ ఫ్రాడ్, క్రెడి ట్ కార్డు ఫ్రాడ్ లాంటివి ఎక్కు వగా జరుగుతున్నదని, ప్రజలకు వాటిపై పూర్తి అవగాహన కల్పించి, ఇలాంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండడం ఉత్త మ మార్గమని తెలిపారు. వా ట్సాప్ గ్రూపుల లో ఎలాంటి ఏపీకే ఫైల్స్ లను డౌన్లోడ్ చేసు కోకుండా ఉండాలని, వాటి ద్వారా మొబైల్ ఫోను సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళుతుంద ని, ఇలాంటి వాటికి గురైనప్పు డు వెంటనే జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని తె లిపారు. ముఖ్యంగా ఇన్వెస్ట్మెం ట్ ఫ్రాడ్స్ లలో ప్రజలు అత్యాశ తో డబ్బులను వారికి విడతల వారీగా అందజేస్తూ చివరికి మోస పోయామనే విషయాన్ని గ్రహిస్తున్నారని తెలిపారు. అనవసరంగా ఇతరుల వ్యక్తు లకు, క్రెడిట్ కార్డు ఓటిపి నంబర్‌లను తెలియజేయడం వల్ల డబ్బు నష్ట పోతు న్నారనే విష యాన్ని తెలిపారు.

# అత్యంత భక్తి శ్రద్దలతో తొలి ఏకాదశి

## సామూహిక విష్ణు సహస్రనామ పారాయణాలు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జులై 6 ,( ప్రజాజ్యోతి ):** ఆషాడ శుద్ధ తొలి ఏకాదశి పురస్కరించుకొని ఆదివారం నిర్మల్ పట్టణంలోని ఆయా వైష్ణవ ఆలయాలలో అత్యంత భక్తి శ్రద్దలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్మల్ పట్టణంలోని అత్యంత ప్రశస్థి కలిగిన దేవరకోట దేవస్థానం, వాల్మీకి నగర్ శ్రీ రామాలయం, హరిహర క్షేత్రం సత్యనారాయణ స్వామి ఆలయం చిట్యాల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొలి ఏకాదశి సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు.మూలవిరాట్టు ,ఉత్సవ మూర్తులకు పంచామృత అభిషేకాలను చేశారు. దేవరకోట దేవస్థానంలో శ్రీ ఆండాళ్ గోష్టి, శ్రీ వైష్ణవ సేవా సంఘం ఆధ్వర్యంలో సామూహిక విష్ణు సహస్ర పారాయణం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర అష్టోత్తర పూజను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యమ్రంలో వేద పండితులు రామకన్నన్ గోవిందుల శ్రీనివాసాచారి, పద్మ, శ్రీదేవి, రాజుల దేవి రాజశేఖర్ ఆలయ అర్చకులు, డాక్టర్ హన్మంతు రెడ్డి దంపతులు ఆలయ కమిటీ సభ్యులు సంతోష్ పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### వన మహెూత్సవంలో మొక్కలు నాటిన సింగరేణి సిఎండి ఎన్.బలరామ్

### ఈ ఏడాది 45 లక్షల మొక్కలు నాటనున్నట్లు వెల్లడి

### ప్రతి అడుగు పచ్చదనం వైపు నినాదంతో ముందుకు పోవాలని కోరిన చైర్మన్



**రామకృష్ణాపూర్, జులై 06(ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వ వనమహెూత్సవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం రామగుండం -1 ఏరియాలో సింగరేణి సిఎండి ఎన్. బలరామ్ పార చేత పట్టుకొని స్వయంగా 500 మొక్కలు నాటి అందరికీ స్ఫూర్తిగా నిలిచారు. తెలంగాణ ట్రీ మ్యాన్ గా పేరు తెచ్చుకున్న ఎన్. బలరామ్ 2019 నుండి ఇప్పటి వరకు ఆయన సింగరేణి వ్యాప్తంగా 52 ప్రదేశాలలోస్వయంగా 19వేల 570 మొక్కలను నాటగా అవి నేడు వనాలుగా పెరుగు తున్నాయి. ఆదివారం నాటి కార్యక్రమంలో ఆయనతోపాటు ఏరియా జనరల్ మేనేజర్ లలిత్ కుమార్, ఇతర అధికారులు, కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొని మరో 500 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతి అడుగు పచ్చదనం చేసేలా ప్రతి ఒక్కరూ తమకు గల ఖాళీ ప్రదేశాల్లో కనీసం మూడు మొక్కలను నాటాలని ,వాటిని పెంచాలని కోరారు. భావితరాలకు మన వారసులకు మనం ఆస్తులు ఇవ్వాల్సిన అవసరం లేదని మొక్కలను పెంచి వారికి అందిస్తే అదే గొప్ప ఆస్తి అని ఆయన పేర్కొన్నారు. సింగరేణి సంస్థ ఇప్పటికే 14 వేల హెక్టార్లలో ఏడు కోట్లకు పైగా మొక్కలను నాటిందని అవి నేడు పెద్ద వనాలుగా పెరుగుతున్నాయని అన్నారు. సింగరేణి ప్రాంతాలు ఇతర ప్రాంతాల కన్నా తక్కువ ఉష్ణోగ్రతలు కలిగి ఉంటున్నాయని, ఇది కేవలం మొక్కలు నాటడం వలన మాత్రమే సాధ్యపడిందన్నారు. కొత్త గనులు ప్రారంభిస్తున్నప్పుడు, రోడ్ల విస్తరణ సందర్భంగా అక్కడ ఉన్న వృక్షాలను తొలగించాల్సి వచ్చినప్పుడు వాటిని నరికి వేయ కుండా వాటిని ట్రాన్స్ లోకేషన్ పద్ధతిలో వేరేచోటికి తీసుకెళ్లి తిరిగి నాటడం జరిగిందన్నారు. పర్యావరణ పరిరక్షణకు వ్యక్తిగతంగా ప్రథమ ప్రాధాన్యతనిస్తూ మొక్కలు నాటుతూ వస్తున్నానని, తాను నాటిన మొక్కలు 40 మినీ వనాలుగా పెరగడం ఎంతోసంతోషంగా ఉందన్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీ ఈ ఏడాది 45 లక్షల మొక్కలను నాటాలని లక్ష్యంగా పెట్టుకుందని ఇప్పటికే సుమారు ఐదు లక్షల మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ మాట్లాడుతూ ఒక సంస్థకు ఉన్నతాధికారిగా చైర్మన్‌గా ఉన్న ఎన్.బలరామ్ స్వయంగా మొక్కలు నాటుతూ అందరికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని, ఆయనను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఎంఓఎఐ అధ్యక్షులు బి.మల్లేష్, ఏఐటియుసి, డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్, ఏరియా ఉన్నతాధికారులు, ఎజంట్స్ మేనేజర్లు, పాల్గొన్నారు.

# సంఘాలకు అండగా ప్రభుత్వం

- పది కుల సంఘాలకు అభివృ ద్ధి నిధులు
- ఒక్కో సంఘానికి రూ.5 లక్షల చొప్పున రూ.50 లక్షలు మం జూరు
- సంఘ నాయకులకు ప్రొసిడింగ్ కాపీలు అందించిన కంది శ్రీనివాస రెడ్డి





**ఆదిలాబాద్ బ్యూరో జులై 6, (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం కుల సంఘా లకు అండగా నిలుస్తూ మరింత వాటి బలోపేతానికి కృషి చేస్తుందని ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి కాంగ్రెస్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆయా సంఘాల కమ్యూని టీహాల్ ల నిర్మా ణం, మౌళిక వ సతుల కల్పన కోసం నిధులు మంజూరు చేసిందని ఆయన చెప్పారు. ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంఛార్జి కంది శ్రీనివాస రెడ్డికి నియోజక వర్గ అభివృద్ధికి ప్రత్యేక అభివృద్ధి నిధులు (ఎస్ డీఎఫ్) కేటాయిం చగా, కంది శ్రీనివాస రెడ్డి నియోజకవర్గంలోని పది కులాల సంఘాలకు గాను ఒక్కోదానికి రూ.5 లక్షల చొప్పున మొత్తం రూ.50 లక్షల నిధులు కేటా యించినట్లు తెలిపారు. ము న్నూరు కాపు, రెడ్డి, రజక, ము దిరాజ్, నాయి బ్రాహ్మణ, గంగ పుత్ర, మాదిగ, మాల, గోండ్, లంబాడ కుల సంఘాల భవ నాలు, నిర్మా ణాలు, వివిధ రకాల మౌళిక వసతులు కల్పిం చేందుకు ఈ నిధులను కేటా యించినట్లు తెలిపారు. ఆది వారం పలు సంఘాల నాయ కులకు కంది శ్రీనివాస రెడ్డి తన క్యాంపు కార్యాలయం ప్రజాసే వా భవన్‌లో ప్రొసి డింగ్ కాపీలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయక త్వంలో ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. పేదలు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి పెద్ద పీట వేస్తోంద ని గుర్తు చేశారు. ఈ నిధులు మంజూరు కావడంలో గత ఇం చార్జి మంత్రి సీతక్క, ప్రస్తుత జిల్లా ఇంఛార్జి మంత్రి జూపల్లి కృ ష్ణారావు తో పాటు ప్రభుత్వ పె ద్దలందరి కృషి ఎంతో ఉందని పేర్కొన్నారు. వారి సహకారం తో నియోజక వర్గంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతా మని భరోసా ఇచ్చారు.కమ్యూ నిటీ హాళ్లలో చేపట్టనున్న వివి ధ అభివద్ధి పనుల నిమిత్తం కంది శ్రీనివాస రెడ్డి నుంచి ప్రొసి డింగ్ కాపీలు అందు కున్న పది కుల సంఘాల నాయకులు హ ర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుల సంఘాల అ భ్యున్నతి కోసం నిధులు మం జూరు చేయడం హర్ష నీయ మ న్నారు. ఇందుకు కృషి చేసిన కంది శ్రీనివాస రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయా కుల సంఘాల నాయకులు పె ద్ద ఎత్తున తరలి రావడంలో ప్రజా సేవా భవన్ సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.